

రాజధానికి రైళ్లు నడపడంలో కేంద్రం విఫలం

- చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి సంఘీభావం
- రెండో రోజు సిపిఎం దీక్షలకు అపూర్వ స్పందన



మాట్లాడుతున్న చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్


ఈనెల 1, 2 తేదీల్లో రైల్వే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కర్నూలు రైల్వే స్టేషన్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో దీక్షలను చేపట్టారు. రెండో రోజు ఆదివారం దీక్షను సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల ప్రారంభించారు. ఈ దీక్షలకు సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు అధ్యక్షత వహించారు. దీక్షలకు చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకష్ణ, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.అరుణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర సంఘీభావం తెలిపి మాట్లాడారు. విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, మన రాష్ట్ర ఎంపీల మద్దతుపై ఆధారపడి ఉందని, ఇలాంటి తరుణంలో కూడా ఒకప్పటి కర్నూలు రాజధాని నుండి ఇప్పటి రాజధాని అమరావతికి రైళ్లను, ప్రతిష్టాత్మకమైన పుణ్యక్షేత్రాలు శ్రీశైలం, మంత్రాలయం మధ్య కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు ఒత్తిడి చేసి సాధించుకోకపోవడం వారి చేతగాని తనమని విమర్శించారు. కర్నూలుకు నరేంద్ర మోడీని పిలిచి నాలుగైదు వందల కోట్లు ఖర్చుపెట్టి జిల్లా యంత్రాంగం మొత్తం సచివాలయ ఉద్యోగుల నుండి కలెక్టర్ వరకు 20 రోజులు శ్రమించి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం సాధించింది శూన్యమని అన్నారు. కనీసం ప్రధాని వస్తున్నారంటే ఎవరైనా ఏదైనా జిల్లాకు ఉపయోగపడుతుందని ఆశిస్తారనీ, అందులోనూ అత్యంత వెనుకబడిన రాయలసీమకు వస్తున్నప్పుడు మరిన్ని ఆశలు ఉంటాయని, చంద్రబాబు లోకేష్ పోటీబడి మోడీని పొగడడం, మోడీ వీరిని పొగడడం తప్ప నయాపైసా ఉపయోగం లేదని తెలిపారు. ఇప్పటికైనా సరే సిపిఎం చేస్తున్న డిమాండ్లు, వాటి పరిష్కారం కోసం జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చి వెంటనే రైల్వే కొత్తలైన్లను, రైళ్లను సాధించాలని డిమాండ్ చేశారు. ఒక్క పైసా ఖర్చు లేకుండా కాచిగూడ గుంటూరు వరకు ఉన్న రెండు రైళ్లను సమయంలో మార్పు చేసి విజయవాడ వరకు పొడిగించడానికి వారికి ఉన్న ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు?. సిపిఎం నిస్వార్థంగా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజల సౌకర్యార్థం రైల్వే అభివృద్ధి, రైల్వే సమస్యలు పరిష్కరించాలని కోరడం ఆహ్వానించదగ్గ విషయమని తెలిపారు. ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చి వెంటనే రైల్వే లైన్లను, రైళ్లను సాధించుకోవాలని కోరారు. రాజధానికి రవాణా సౌకర్యం కల్పించడంలో కేంద్రప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల విమర్శించారు. దీక్షలను ఉద్దేశించి డి.గౌస్ దేశాయ్, పి.నిర్మల మాట్లాడారు. రాష్ట్రాన్ని విడగొట్టాడానికి మద్దతు హామీ ఇచ్చారు తప్ప రాజధానికి కనీసం రవాణా సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయడంలో బిజెపి ఘోరంగా వైఫల్యం చెందిందని అన్నారు. సిపిఎం చేపడుతున్న దీక్షలలో ప్రధానంగా కర్నూలు నగరం నుండి విజయవాడ వరకు ఇంటర్ సిటీ రైలు నడపాలనీ, రద్దుచేసిన మచిలీపట్నం రైలును పునరుద్ధరించి, రెగ్యులర్ ట్రైన్‌గా మార్చాలని, కాచిగూడ–గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలును విజయవాడ వరకు పొడిగించాలని, కర్నూలు నుండి విశాఖకు, కర్నూలు నుండి కాకినాడకు వారంలో రెండు రోజులు నడుస్తున స్పెషల్ రైళ్ళను పునరుద్ధరించాలని, వాటిని రెగ్యులర్ రైళ్లుగా మార్చాలన్నారు. కర్నూలు నుండి ముంబాయి, సూరత్ నగరాలకు కొత్త రైళ్లు నడపాలని, తుంగభద్ర నుండి కర్నూలు మీదుగా శ్రీశైలం వరకు, కర్నూలు నుండి ఓర్వకల్లు మీదుగా నంద్యాల వరకు కొత్త రైల్వేలైన్లు వేయాలని డిమాండ్ చేశారు. కర్నూలు రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ నిర్మాణం త్వరగా పూర్తిచేసి స్థానికంగా చదువుకున్న యువతకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్యను 6కు పెంచాలని, అన్ని రైళ్లలో సీనియర్ సిటిజన్లకు, వికలాంగులకు, విద్యార్థులకు, కళాకారులకు, జర్నలిస్టులకు గతంలో ఇస్తున్న రాయితీలను పునరుద్ధరించాలన్నారు. కర్నూలు జిల్లాలోని కొత్త రైళ్లు, రైల్వేలైన్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఇవ్వాలని, డోన్ వరకు జరుగుతున్న డబుల్ లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కర్నూలు నుండి హైదరాబాద్ ఇంటర్సిటీ నడపాలని పోరాడి సాధించిన ఘనత సిపిఎం మాత్రమే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.ఆనంద్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు నగేష్, నగర కార్యదర్శి వర్గసభ్యులు సిహెచ్ సాయిబాబా, సుధాకరప్ప, కె.ప్రభాకర్, ఆర్.నరసింహులు ,నాయకులు బి.రాధాకృష్ణ ఏసన్న, హుస్సేన్‌బాష, రామకృష్ణ మహమ్మద్ రఫీ, మాజీ కార్పొరేటర్ చలపతి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఐద్వా జిల్లా అధ్యక్షులు శ్యామల, మాజీ జిల్లా కార్యదర్శి రత్నమ్మ, నాయకులు సావిత్రి లత షమీనా కెవిపిఎస్ నగర కార్యదర్శి భాస్కర్, జిల్లా నాయకులు పెదబాబు సిఐటియు జిల్లా నాయకులు ఎం గోపాల్, నాయకులు వలి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్

ఎస్‌సి ఎమ్మెల్యేకు వరుస అవమానాలు

- నాడు జిజిహెచ్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో...
- నేడు పింఛన్ల పంపిణీలో... - చర్యల కోసం ఎమ్మెల్యే డిమాండ్



ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎస్‌సిలు అంటే సమాజంలో చిన్నచూపు అన్న భావన తరుచూ పలు ఘటనల ద్వారా వెలుగు చూస్తూనే ఉన్నాయి. అది సాధారణ వ్యక్తుల వ్యవహారం అనుకుంటే పొరపాటే. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నాయకులను సైతం అది పీడిస్తుందంటే అతిశయోక్తి కాదు. అందుకు కర్నూలు జిల్లాలో కోడుమూరు నియోజకవర్గంలో ప్రాతినిథ్యం వహిస్తున్న ఎస్‌సి ఎమ్మెల్యే పట్ల చోటుచేసుకుంటున్న వరుస సంఘటనలే అందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో శనివారం ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసే ఓ అధికారిక కార్యక్రమమే ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, పలువురు అధికారులు హాజరై ఎంపీతో సహా స్థానిక ప్రజాప్రతినిధులతో నాయకులతో కలిసి పింఛన్లను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఎవరికి ఎలాంటి అభ్యంతరం లేకపోగా స్థానిక ఎమ్మెల్యే అయిన బొగ్గుల దస్తగిరిని ఆ కార్యక్రమానికి పిలువకపోవడమే వివాదాస్పదంగా మారింది. ఈ విషయం ఎమ్మెల్యేను తీవ్ర అసహనానికి గురిచేసింది. ఈ నేపథ్యంలోనే ఆయన ప్రతిస్పందిస్తూ తనకు అవమానం జరిగిందని తాను కేవలం ఎస్‌సి ఎమ్మెల్యేను కావడంవల్లనే అధికారులు తనను ఇలా అవమానపరిచారని అంటూ స్వయంగా పత్రికా ప్రకటన ద్వారా తన ఆవేదనను వ్యక్తం చేశారు. తనను అవమానించిన అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేసిన విషయం విధితమే. ఇదిలా ఉంటే గతంలోనూ కర్నూలు మెడికల్ కళాశాలలో... నిర్వహించిన కొన్ని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ప్రోటోకాల్ ప్రకారం తనను సైతం ఆహ్వానించాల్సి ఉండగా జిజిహెచ్ అధికారులు ఎలాంటి ఆహ్వానం లేకుండానే ఆ కార్యక్రమాలను ప్రారంభించడం కూడా అప్పట్లో ఆయనను అవమానించారు. ఇలాంటి ఘటనలు ఎమ్మెల్యే విషయంలోనూ వరుసగా చోటు చేసు కుంటుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. కేవలం ఎస్‌సి ఎమ్మెల్యే కావడం వల్లనే ఇలాంటి పరిస్థితులు ఆయనకు ఎదురవుతున్నా యన్న చర్చ జిల్లాలో జోరుగా సాగుతోంది. వ్యక్తులు ఏ సామాజిక తరగతికి చెందిన వారైనా అధికారులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ ప్రజాప్రతినిధులను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు చర్చించు కుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.

వెల్దుర్తిలో డెంగీ కేసు నమోదు

ప్రజాశక్తి- వెల్దుర్తి

మండల కేంద్రమైన వెల్దుర్తిలో డెంగీ కేసు నమోదయింది. 12వ వార్డు రాణితోటలో నివాసం ఉంటున్న మనోహర్, శిరీష దంపతుల కుమార్తె మానస (6) మూడు రోజుల క్రితం జ్వరం రావడంతో స్థానికంగా వైద్యం చేయించుకున్నారు. జ్వరం తగ్గకపోవడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రయివేటు హాస్పిటల్లో చేర్పించారు. రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపగా డెంగీగా వైద్యులు నిర్ధారించారు. బాలిక ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు. కాగా డెంగీ కేసు నమోదు కాబడిన 12వ వార్డు రాణితోటలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనాథ్ సూచన మేరకు ఉపసర్పంచి శ్వేత పంచాయతీ సిబ్బంది చేత పారిశుధ్య పనులు చేపట్టారు. వీధులలో చెత్తాచెదారం, మురుగు కాలువలు శుభ్రం చేశారు. దోమలు వ్యాప్తి చెందకుండా డ్రెయినేజీ కాలువల్లో స్ప్రే, బ్లీచింగ్ పౌడర్ చల్లారు.

ఓర్వకల్ పారిశ్రామిక వాడలో ఉపాధి అవకాశాలు

- ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్ పారిశ్రామిక వాడలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఓర్వకల్లు మండల కేంద్రంలో శ్రీ చెన్నకేశవ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్యే గౌరు చరిత్ర రెడ్డి మాట్లాడారు. ఈ దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, టిడిపి మండల సీనియర్ నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, గుట్టపాడు మోహన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్

-కర్నూలు బిసి భవనానికి రూ.కోటి విరాళం
-జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లను బిసిలకు అమలు చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అన్నారు. కర్నూలు లేపాక్షి హోటల్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్.కృష్ణయ్య, ఎంపి బస్తిపాటి నాగరాజు, బిసి నాయకులు మాట్లాడుతూ బిసి కుల సంఘాలు బిసి సంఘాల నాయకులను కలుపుకొని జెఎసి ఏర్పాటు చేసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి వారి ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి బిసి సమస్యలను విన్నవించడానికి పెద్ద ఎత్తున కార్యచరణ ఏర్పాటు చేసామన్నారు. చట్టసభల్లో 50శాతం బిసి రిజర్వేషన్ల బిల్లు ప్రధాని మోడీ వల్లే సాధ్యం అవుతుందని అన్నారు. బిసిల డిమాండ్లు బీసీల అభివృద్ధి విషయంలో చరిత్రలో నిలిచిపోయేలా కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు జనాభా గణనలో కులగణన చేపట్టాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. బిజెపి ప్రభుత్వం జనాభా గణనలో కులగణన చేయాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు. జాతీయ బిసి కమిషన్‌కు రాజ్యాంగబద్ధమైన హోదా, కేంద్ర ఒబిసి రిజర్వేషన్లను గ్రూపులుగా వర్గీకరించడానికి అంగీకరించారన్నారు. జనగణనలో కులగణన చేపట్టడానికి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం వివిధ వృత్తుల వారికి రూ.90కోట్ల సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి చర్యలు తీసుకొందన్నారు. కులగణన తర్వాత బిసిలకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామజిక, విద్యా, ఉద్యోగ రంగాలలో జనాభా ప్రకారం వాటా లభిస్తుందన్నారు. అన్ని కోణాలలో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మైన మార్పు వస్తుందన్నారు. ఇది ప్రజస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటాఇవ్వాలి. అప్పుడు దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుంది. అందుకోసం బిసిలకు రావలసిన వాటా కోసం మరోసారి ఉద్యమం జరగాలన్నారు. డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్, స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ, నక్కల మిట్ట శ్రీనివాసులు, రాంబాబు, కుమ్మరి రామకృష్ణ, వివిధ బిసి కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య



అమృతలత పురస్కారాన్ని అందుకుంటున్న వెంకటకృష్ణ

అమృతలత పురస్కారాన్ని అందుకున్న వెంకటకృష్ణ

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

నిజామాబాద్ వారి ప్రతిష్టాత్మక అమృతలతా జీవన సాఫల్య పురస్కారం–2025ను కర్నూలుకు చెందిన ప్రముఖ కవి జి.వెంకటకృష్ణ అందుకున్నారు. ఆదివారం నిజామాబాద్ నగరంలో ఏర్పాటుచేసిన పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో వెంకటకృష్ణకు కవిత్వ విభాగంలో ఈ పురస్కారాన్ని అందించారు. కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం కన్వీనర్ డాక్టర్ మణాళిని ఈ పురస్కారాన్ని అందించారు.

నూతన ఎస్ఐగా పరమేష్ నాయక్ బాధ్యతలు



ప్రజాశక్తి సి బెళగల్ : సిబెళగల్ ఎస్సై గా పని చేస్తున్న పరమేష్ నాయక్ కర్నూల్ విఆర్ కు బదిలీ అయ్యారు. నూతన ఎస్సై గా జిల్లా స్పెషల్ బ్రాంచ్ నుండి యూ వేణుగోపాల్ రాజు ఆదివారం ఎఎస్ఐ నాగయ్య ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టారు. పలు కేసుల రికార్డులు పరిశీలించి ప్రజాబీష్టం మేరకు పోలీసు సేవలు పటిష్టం చేస్తామన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-పత్తికొండ : సీజనల్ వ్యాధుల వల్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర సూచించారు. ఆదివారం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి సీజనల్ వ్యాధులు, విషజ్వరాల బారిన పడ్డ కార్మికులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల దోమలు విపరీతంగా గ్రామీణ ప్రాంతాల్లో , పట్టణంలో పెరగడం వీటివలన రోజువారి కూలీలు వ్యవసాయ పారిశుధ్య కార్మికులు గుజిరిలో పనిచేసే కార్మికులు పారిశుధ్య కార్మికులు నిత్యం అపరిశుభ్రమైన ఏరియాలో పనిచేయడం వల్ల ఇలాంటి విషజ్వరాలు దోమకాటుకు గరయి వస్తున్నాయన్నారు. పత్తికొండ ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం కూడా అందిస్తున్నారని, వెంటనే ఎలాంటి జ్వరం వచ్చిన ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి అన్ని పరీక్షలు చేయించుకుని వాటికి తగ్గ వైద్యం తీసుకుని వారి ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని ఆయన తెలిపారు. వైద్య సిబ్బందితో ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించి ఇమ్యూనిటీ పవర్ పెంచడానికి గుల్కోస్ లాంటివి వారికి ఇవ్వాలని కోరారు.



పరామర్శిస్తున్న నాయకులు

దోపిడి సమాజాన్ని బోనులో నిలబెట్టిన రావిశాస్త్రి

- ప్రముఖ సాహితీవేత్త వద్దుల కళ్యాణ రామారావు

ప్రజాశక్తి -కర్నూలు కల్చరల్

సాహిత్యం ద్వారానే గొప్ప సమాజం ఆవిష్కృతమవుతుందని నిరూపించిన కథకులు రావిశాస్త్రి అని, కథల ద్వారా దోపిడీ సమాజాన్ని బోనులో నిలబెట్టినవారు రావి శాస్త్రి మాత్రమేనని ప్రముఖ సాహితీవేత్త వృద్ధుల కళ్యాణ రామారావు అన్నారు. ఆదివారం సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో టిజివి కళాక్షేత్రంలో రావిశాస్త్రి సాహిత్యం ఒక పరిశీలన అంశంపై ప్రధాన వక్తగా మాట్లాడారు. లెఫ్టిస్టులు సమాజానికి వ్యతిరేకులు అనే ధోరణి పాలకుల్లో పెరిగిపోతుందని దీనికి సాహిత్య సాంస్కృతిక ఉద్యమాలే దారి చూపుతాయని అన్నారు. రావిశాస్త్రి కథల్లో దోపిడి సమాజం అసమానతల సమాజం కళ్లకు కట్టినట్టు చూపించారని అన్నారు. మనిషిని మనిషి దోచుకునే సమాజంలో మనం ఉన్నామని ఇది దురదృష్టకర పరిణామం అని ఏనాడో రావిశాస్త్రి గుర్తించారని అన్నారు. రావిశాస్త్రి 81 కథలు రాశారని, అన్ని కథల్లో మనిషిని గూర్చి ఆలోచించడం శ్రామిక వర్గం వైపు నిలబడడం ప్రజా పోరాటాలకు బాసటగా తన రచనలు ఉండడం రావిశాస్త్రి కథల్లో ప్రత్యేకత అన్నారు. చెమట విలువ చెప్పిన మహోన్నత కథ రచయిత రావిశాస్త్రి అని అన్నారు. రావిశాస్త్రి నవలల్లో అల్పజీవి సాహిత్య చరిత్రలోనే సంచలనం అని అన్నారు. ఆరు సారా కథలు పిపిలికం లాంటివి తెలుగు సాహిత్యం ఎన్నడు మరిచిపోదని అన్నారు. సొమ్ములు పోనాయి కథ విప్లవాన్ని సృష్టించిందని అన్నారు. కవి ఎవరి పక్షాన ఉండి రచనలు చేస్తున్నాడు అతని రచన చూసి ప్రతి ఒక్కరికి అర్థం అవుతుందని ప్రజాపక్షాన ఉండి పోరాడిన కవులు మాత్రమే ఈ సమాజంలో నిలుస్తారని అన్నారు. సాహిత్యం ద్వారా మనిషిని మార్చగలుగుతుందరని అనేందుకు నిదర్శనం తానేనని ఆర్ఎస్ఎస్ వాదిగా ప్రారంభమైన తన జీవితం ప్రగతిశీలత వైపు సాగిందన్నారు. ఇవాళ ప్రజల గురించి పేదల గూర్చి శ్రామికుల గూర్చి ఆలోచన చేసే వ్యక్తిత్వం జీవితాంతం కొనసాగుతూ ఉన్నదని ఇది రావిశాస్త్రి రచనలు చదవడం వల్లనే సాధ్యమైందని అన్నారు. సభాధ్యక్షత వహించిన కెంగారమోహన్ మాట్లాడుతూ తన రచన ఏ చెడ్డకి సాయం చేస్తుందో, ఏ మంచికి హాని చేస్తుందో ఆలోచించాల్సిన అవసరం ప్రతి రచయితకు ఉందని రావిశాస్త్రి మాట నేటికీ ప్రతి రచయితకి స్ఫూర్తిదాయకమని అన్నారు. న్యాయవాదిగా నటులుగా రచయితగా రావిశాస్త్రి తెలుగు సాహిత్య లోకాన్ని శాసించిన మహోన్నత ప్రగతిశీల కథకులు అని అభివర్ణించారు. సమావేశంలో జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ తెలుగు కథా సాహిత్యంలో చైతన్యానికి ప్రత్యేకగా రావిశాస్త్రి రచనలు నిలుస్తాయని సమాజ చైతన్యానికి రావిశాస్త్రి రచనలు ఆనాడు కారణమయ్యాయని అన్నారు. సభలో రచయిత చంద్రశేఖరశర్మ, ఇనాయతుల్లాలు రావిశాస్త్రి రచనలను పరిచయం చేశారు. విరసం నాయకులు పాణి, నాగేశ్వరాచారి, సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవులచక్రపాణి యాదవ్, సహాయకార్యదర్శి బాలగౌనిమధు, ఆధ్యమెడికల్ అధినేత అవిజ వెంకటేశ్వర రెడ్డి, కథా సమయం నాయకులు తెలకపల్లి మధుసూదన శర్మ తదితరులు పాల్గొన్నారు. సభ అనంతరం వృద్ధుల కళ్యాణరావు దంపతులను టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, ప్రధాన కార్యదర్శి యాగంటీశ్వరప్పలు ఘనంగా సత్కరించారు.



మాట్లాడుతున్న వి.కళ్యాణరావు

జఫ్ఫా బ్రాంచ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, కెడిసిసిబి చైర్మన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జప్ఫా ఫ్రాంచైజ్ నూతన 7 వ బ్రాంచ్‌ను నంద్యాల చెక్ పోస్ట్ వద్ద కెడిసిసిబి చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి కోడుమూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ మేరకు జఫ్ఫా ఫ్రాంచైజ్ ఓనర్ నటరాజు ఆహ్వానం మేరకు వారు ముఖ్య అతిథులుగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రిబ్బన్‌ను కత్తిరించి సంయుక్తంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన వెంటపలు సొసైటీ చైర్మన్లు వెంకట్రాముడు, ప్రకాష్ రెడ్డి, సహ పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




ప్రారంభిస్తున్న కెడిసిసిబి చైర్మన్

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలి

- 4న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలని విద్యుత్‌రంగ ప్రవేటీకరణను ఆపాలని ఈనెల 4న తిరుపతిలో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా అధ్యక్షులు ఎండి అంజిబాబు కోరారు. సదస్సుకు సంబంధించిన కరపత్రాలను యూనియన్ జిల్లా నాయకుడు చలపతితో కలిసి ఆదివారం కార్మిక కర్షక భవన్‌లో ఆవిష్కరించారు. అంజిబాబు, చలపతి మాట్లాడుతూ విద్యుత్ రంగప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఇఇఎఫ్ఐ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఓకే క్యాడర్‌కు ఒకే వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని కోరారు. విద్యుత్తు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల అందరికీ అన్లిమిటెడ్ వైద్య సౌకర్యం రూ.కోటి రూపాయలు ఇన్సూరెన్స్ పథకం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. సంస్థలో పనిచేస్తున్న పీస్ రేట్ వర్కర్లకు స్టోర్ హమాలీలకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. రెగ్యులర్ ఉద్యోగులకు పెండింగులో ఉన్న డిఎలను, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో నిర్వహించే రాష్ట్రస్థాయి సదస్సులో విద్యుత్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు.



వెంగల్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

వెంగల్ రెడ్డికి ఎపిఎన్‌జిఒ నేతల సన్మానం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎపిఎన్‌జిఒ సంఘం కర్నూలు మాజీ జిల్లా అధ్యక్షుడు వెంగల్‌రెడ్డిని ఎపిఎన్‌జిఒ సంఘం రాష్ట్ర నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్ డివి.రమణ ఇతర కార్యవర్గ సభ్యులు ఆదివారం విజయవాడలో జరిగిన ఎన్‌జిఒ కార్యవర్గ సమావేశంలో సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌జిఒ ఉద్యమం నిర్మించడంలో వెంగల్ రెడ్డి ఎనలేని సేవలు చేశారన్నారు.

వికలాంగులకు అంత్యోదయ కార్డులివ్వాలి

ప్రజాశక్తి -కోడుమూరు : ప్రతి ఒక్క వికలాంగుడికి అంత్యోదయ కార్డులు ఇవ్వాలని జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బి.సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం కోడుమూరులో వెలుగు భవనం ఆవరణలో జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం కోడుమూరు మండల కమిటీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో వికలాంగుల సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కు ముఖ్య అతిథి జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బి.సురేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క వికలాంగుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యుడిఐడి కార్డు ప్రతి వికలాంగుడు ఇకెవైసి చేయించుకోవాలని సూచించారు. ఇంటి స్థలాలు ఇవ్వాలని, అంత్యోదయ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రుబేదా, ఉపాధ్యక్షురాలు సోమేశ్వరి, చనుగొండ్ల అధ్యక్షుడు పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి, పాలకుర్తి స్వామి, గోరంట్ల కొండలు గ్రామ అధ్యక్షుడు సభ్యుడు వెంకటేశ్వర్లు, వీరమ్మ, మండల కమిటీ పద్మక్క, వల్కూరు గ్రామ అధ్యక్షుడు మాదయ్య, మధు లక్ష్మీదేవి, మీ సేవ అరుణ, చిన్నబాయి గారి కృష్ణవేణి పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌పి విక్రాంత్ పాటిల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : కార్తీక మాసం పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, మహిళలు దేవాలయాలలో దీపాలు వెలిగించి ఆ కార్తీక దీపాలను నదులలో , కెసి కెనాల్ లలో వదిలే సమయంలో , నదీ తీర ప్రాంతాల దగ్గర స్నానాలు ఆచరించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆదివారం తెలిపారు. కార్తీక స్నానాలు ఆచరించడానికి వెళ్ళే భక్తులు తమ వెంట చిన్న పిల్లలను తీసుకొని వెళ్లినట్లయితే జాగ్రత్తలు పాటించాలన్నారు. ఓర్వకల్ – శ్రీ కాల్వబుగ్గ రామేశ్వర శివాలయం , శ్రీ బ్రహ్మగుండేశ్వరం శివాలయం , నందవరం పిఎస్ పరిధిలోని గురజాల గ్రామ శివాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్‌పి ప్రజలకు సూచించారు. పోలీసు వారు సూచించే నిబంధనలు భక్తుల రక్షణ, భద్రత కొరకేనని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

వేదవతి, నగరడోన కోసం పాదయాత్ర

ప్రజలు, రైతులు కలిసి రావాలని సిపిఎం పిలుపు

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు నియోజకవర్గానికి సాగు,తాగు నీటి కోసం చేపట్టి పెండింగ్ లో ఉన్న వేదవతి, నగరడోన రిజర్వాయర్‌కు నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 9,10 తేదీలలో ఆలూరు నుండి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే పాదయాత్ర ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. అంజిబాబు ఆలూరు నియోజకవర్గ ప్రజలను, రైతులను కోరారు. ఆదివారం ఆలూరు జ్యోతిబసు భవన్‌లో సీనియర్ నాయకులు కెపి. నారాయణ స్వామి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో అంజిబాబు, ,ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు మాట్లాడుతూ ఆలూరు ప్రాంతానికి వనరులు ఉన్నా వాటిని ఉపయోగించుకోలేని ప్రభుత్వాలు, పాలకులు ఉన్నంతకాలం దుర్భిక్షం ఉంటుందని తెలిపారు. రైతులలో, ప్రజల్లో చైతన్యంతో తిరుగుబాటు చేస్తేనే ప్రభుత్వాలు దిగి వస్తాయ్యని తెలిపారు. వేదవతి రిజర్వాయర్‌కు గతంలో టిడిపి ప్రభుత్వం రూ.1800 కోట్లు కేటాయించినా వైసిపి ప్రభుత్వం వచ్చాక రూ.60కోట్లు మాత్రమే ఖర్చుపెట్టి నిధులను పక్కదారి పట్టించిందన్నారు. నగరడోన రిజర్వాయర్ రూ.60కోట్లతో నిర్మాణం చేపట్టి అర్ధాంతరగ నిధులు లేవని ఆపేశారన్నారను. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ఏదిన్నరదాటినా సాగు నీటి ప్రాజెక్టుల ఊసే ఎత్తడం లేదన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రిజర్వాయర్ నిర్మాణం కోసం అనేక సార్లు పోరాటం చేసినా ప్రభుత్వాలకు మరోసారి పోరాటంతో ఈ నెల ఆలూరు ప్రాంత గ్రామాలలో 5,6న జీపుజాత నిర్వహించి కరపత్రాలు పంచుతూ ప్రజల్లో చైతన్యంతో ఈనెల 9,10న ఆలూరు నుండి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. కార్యాలయంముందు పెద్ద ఎత్తున ప్రజలతో ధర్నా చెప్పటి ప్రజా, రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. సిపిఎం పార్టీ చేపడుతున్న ఈ కార్యక్రమాని ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు కృష్ణ, షాకీర్, మైన, ఈరన్న, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎండి.అంజిబాబు

చిరస్మరణీయుడు బివి మోహన్ రెడ్డి

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

మాజీ బివి మోహన్‌రెడ్డి సేవలు మరువలేనివని, ఎప్పటికీ ప్రజల గుండెచప్పుడుగా ఆయన నిలుస్తారని మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు మహేష్, పట్టణ ఆర్థిక కార్యదర్శి విజయలక్ష్మి, మహబూబ్ బాషా పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి బివి మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బివి మోహన్ రెడ్డి చేసిన నిస్వార్థ సేవలు, అభివృద్ధి రూపంలో కనబడుతూనే ఉన్నాయన్నారు. బివి మోహన్ రెడ్డి అనే మహ నాయకుడు ఎన్నటికీ చనిపోడని, ఎమ్మిగనూరు


ఎమ్మిగనూరులో బివికి నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు

ప్రాంత ప్రజల హృదయాల్లో ఎప్పటికీ బతికే ఉంటారని అన్నారు. ఆయన తనయుడు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి ఆయన ఆశయసాధన కోసం పనిచేస్తున్నారన్నారు. బివి మోహన్ రెడ్డి దారిలో పయనం చేసి ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బివిమోహన్ రెడ్డి చేసిన సేవల గురించి కొనియాడారు. మండల పట్టణ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో బీవీది చెరగని ముద్ర : టిడిపి

ప్రజాశక్తి - నందవరం : ప్రజల హృదయాల్లో మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి చెరగని ముద్రగా నిలిచారని మండల టిడిపి నాయకులు తెలిపారు. బీవీ జయంతి వేడుకలను నందవరం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ.. టిడిపిని స్థాపించినప్పటి నుండి బీవీ మోహన్ రెడ్డి, ఆయన కుమారుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి పార్టీని నమ్ముకుని అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలను చాలా ఆదరించారన్నారు. మండలంలో ఎటు చూసినా ఆయన చేసిన అభివృద్ధి కనపడు తుందన్నారు. రైతులకు సాగునీటినందించిన ఘనత బివిదే అన్నారు. ఆయన బాటలోనే ఆయన తనయుడు మండల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పుష్పావతి, టిడిపి మండల కన్వీనర్ కాశీంవలి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్న రాముడు, మిల్లు నారాయణరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోపాల్, పూలచింతా బండే గురుస్వామి, రామకృష్ణారెడ్డి, భార్గవ్ యాదవ్, టిడిపి గ్రామ


నందవరంలో బివి జయంతి వేడుకలలో టిడిపి నేతలు

అధ్యక్షులు భీమశేఖర్, వీరేష్, మస్తాన్, నల్లంగి మల్లికార్జున, గురుజాలా కృష్ణ, పూలచింత షరీఫ్, సోమన్న పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గోనెగండ్ల : మాజీమంత్రి టిడిపి నాయకులు కీర్తిశేషులు బివిమోహన్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని గోనెగండ్ల మండల టిడిపి నాయకులు అన్నారు. గోనెగండ్ల లోని టిడిపి కార్యాలయం వద్ద బివి మోహన్ రెడ్డి 76వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ ఐదుసార్లు ఎమ్మెల్యేగా, నాలుగు పర్యాయాలు రాష్ట్ర మంత్రిగా పనిచేసి ఎమ్మిగనూరు అభివృద్ధి అంటే బివి మోహన్ రెడ్డి బివి మోహన్ రెడ్డి అంటే ఎమ్మిగనూరు అనే విధంగా ప్రజల్లో శాశ్వతంగా నిలిచిపోయారని అన్నారు. టిడిపి నాయకులు ఎన్‌వి రామాంజనేయులు, తిరుపతయ్య నాయుడు, బేతాళబడేసా,మురళినాయుడు,పూజారి చంద్రశేఖర్, మహల్ రహమతుల్లా, రంగస్వామి నాయుడు, గౌండ రహ్మతుల్లా, ఫక్రుద్దీన్, మదీన పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాన్ని కాపాడుకుందాం

వై ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి- కౌతాళం

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న మెడికల్ కాలేజ్, పిపిపి విధానాన్ని వ్యతిరేకించి, విద్య వైద్య రంగాన్ని కాపాడుకుందామని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ప్రదీప్ రెడ్డి, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి హాల్వి చెన్నప్ప, బసవ పిలుపునిచ్చారు. ఆదివారం హాల్వి క్రమంలో కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ విధానాన్ని, ఈ విధానం పట్ల ప్రజలకు కలిగే నష్టాలు ప్రజలకు వివరించారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు ప్రజలకు విద్య వైద్యరంగం కూటమి ప్రభుత్వం దూరం చేస్తుంది అన్నారు.

గరీబన్ తాత దర్గాలో పూజలు: హాల్వి గ్రామ ఉపసర్పంచి, వైసిపి నాయకులు బసవ ప్రభు రూ.5 లక్షల సొంత నిధులతో పునర్నిర్మాణం చేపట్టిన గరిబన్ తాత దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందే ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో వై.ప్రదీప్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సిద్ధనగౌడ్ పంపాపతి, దర్గా సాధిక్ సబ్, బసప్ప గౌడ్ ఆయా గ్రామా నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సంతకాల సేకరణలో వై ప్రదీప్ రెడ్డి

కాశిబుగ్గ మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి

ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి-చిప్పగిరి

కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వ న్యాయం చేయాలని ఎమ్మెల్యే బి. విరూపాక్షి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రాత్రి మండల కేంద్రమైన చిప్పగిరి భోగేశ్వర దేవాలయం దగ్గర కొవ్వత్తులతో శాంతియుతంగా ప్రదర్శన నిర్వహించి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దర్శనం కోసం భక్తుల రద్దీని గమనించి బందోబస్తు చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. తొమ్మిది మంది భక్తులు చనిపోవడం బాధాకరమని తెలిపారు. మాజీ సర్పంచి వైసీపీ సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సర్వర్ ఖాన్, ఎమ్మెల్యే సోదరులు శ్రీరాములు అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు పాల్గొన్నారు.


చిప్పగిరిలో ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో వైసిపి నేతల కొవ్వొత్తులతో ప్రదర్శన

ఆదోని: కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వ న్యాయం చేయాలని వైసిపి పట్టణ అధ్యక్షుడు దేవా కోరారు. ఆదివారం రాత్రి ఆదోని పట్టణంలోనే భీమాస్ కూడలిలో కొవ్వొత్తులతో శాంతియుతంగా ప్రదర్శన నిర్వహించి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ దర్శనం కోసం వచ్చిన భక్తుల రద్దీని గమనించి బందోబస్తు చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. తొమ్మిది మంది భక్తులు చనిపోవడం బాధాకరమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వేణు, తాయప్ప, ఉచిరప్ప, నాగేష్, బాబు, రామకృష్ణ వున్నారు.


ఆదోనిలో వైసిపి నేతల కొవ్వొత్తులతో ప్రదర్శన

6న ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మహాసభ

కరపత్రం విడుదల చేసిన నాయకులు

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

ఈనెల 6న నిర్వహించే ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జె. నాగరాజు, కె.ఇస్మాయిల్, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు, బి.రాముడు కోరారు. ఆదివారం మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులర్ కార్మికుల సమస్యలు సాధనకు, దీర్ఘక కాలిగా పోరాటాలు నిర్వహించేందుకు ఎమ్మిగనూరు పట్టణంలో మున్సిపల్ కార్మికుల మూడవ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దీర్ఘకాలికంగా ఉద్యమాలు చేస్తున్న కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కార్మికులను ప్రస్తుత పాలకులు మోసం చేయడం తప్ప మరోటి లేదన్నారు. ఎన్నికల ముందు మా ప్రభుత్వాలు వస్తే మిమ్మల్ని రెగ్యులర్ చేస్తాం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తాం, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, మరణించిన కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేకపోతున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపల్ కార్మికులను సన్మానాల పేరుతో వారికి రావలసిన హక్కులను కాలరాస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులు రెగ్యులర్ కార్మికులు దీర్ఘకాలిక సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యాచరణ కొరకు నవంబర్ ఆరో తేదీ మున్సిపల్ కార్మికులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.




కరపత్రం విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

నిధులు ఎక్కడ తెచ్చారో ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలి

ప్రజాశక్తి-ఆదోని

ఆదోని అభివృద్ధి కోసం నిధులు తెచ్చామని పదేపదే ఎమ్మెల్యే పార్థసారథి చెప్పడం విడ్డూరమని మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆదోని పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వాలు సాధారణంగా నిధులు విడుదల చేయడం సర్వసాధారణం అన్నారు. తాను ఎమ్మెల్యేగా రూ.ఐదు కోట్ల నిధులు తెచ్చామని ఎమ్మెల్యే ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. ప్రత్యేకంగా నిధులు తెచ్చారా ఎక్కడ పనులు చేశారో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు ఆదోని పట్టణ అభివద్ధి కోసం ప్రజా వేదిక నిర్వహించిన అది రాజకీయ వేదికగా మలిచారని ఎద్దేవా చేశారు సమావేశానికి వచ్చినవారు తెలిపిన సమస్యలు పరిష్కరించేందుకు నిధులు ఉన్నాయా అది కూడా ప్రజలకు తెలపాలన్నారు. ప్రజలను పక్కదోవ పట్టించేందుకే ఎమ్మెల్యే పార్థసారథి అలాంటి వేదికలు నిర్వహించి రాజకీయంగా ప్రాబల్యం పొందెందుకు చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఆదోని అభివృద్ధిపై దృష్టి సారించి ఎన్నికల సందర్భంగా ఆదోని వాసులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.



ఆదోని జిల్లా ఏర్పాటుకు కలసి రావాలి : మాజీ ఎమ్మెల్యే

- టిడిపి, జనసేన, వైసిపి శ్రేణులు నోరు తెరవాలి - త్వరలోనే ఆదోని బంద్ పాటిస్తాం

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని జిల్లా ఏర్పాటు కోసం పార్టీలకతీతంగా రాజకీయ నాయకులందరూ ఒకే తాటిపైకొచ్చి డిమాండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ తెలిపారు. పట్టణంలోని విక్టోరియా పేటలోని వారి కార్యాలయంలో ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రజా, విద్యార్థి సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాలు పక్కన పెట్టి ఈ ప్రాంత అభివృద్ధి వైపు నాయకులు దృష్టి సారించాలన్నారు. జెండాలు వేరైనా అజెండా ఆదోని జిల్లా సాధన దిశగా కృషి చేయాలన్నారు. జిల్లా సాధన కోసం కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే పార్థసారథి మాటలు చెప్పడం సరికాదని, అఖిలపక్షం నాయకుల సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజల డిమాండ్‌ను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. వైసిపి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి జిల్లాకు వ్యతిరేకం కాదని ఇప్పటికే ప్రకటించారని గుర్తు చేశారు. త్వరలో ఆదోని బంద్ చేయాలని సూచించారు. ఆదోని జిల్లా సాధన ఐక్య వేదిక కన్వీనర్ నూర్ హమద్ మాట్లాడుతూ మాధ్యమాల ద్వారా ఆదోని జిల్లా డిమాండ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బిఎస్‌పి జిల్లా మాజీ అధ్యక్షుడు శాంత కుమార్ మాట్లాడుతూ ఆదోని జిల్లాను కొంత మంది నాయకులు అడ్డుకుంటున్నారని దుయ్యబట్టారు. గ్రామాలకు ఉద్యమాన్ని తీసుకుపోవటంతోపాటు త్వరలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని విద్యార్థి సంఘాల నాయకులు తిరుమలేష్, ఉదయ్, బాలు ప్రకటించారు. కార్యక్రమంలో ఆదోని జిల్లా సమితి మండల కన్వీనర్ నరేంద్ర యాదవ్, షకీల్, సద్దాం హుస్సేన్, హాఫీజ్, పరమేష్ ఉన్నారు.


అభివాదం చేస్తున్న ప్రకాష్ జైన్ ఇతర నాయకులు

ఈతకు వెళ్లి యువకుడు మృతి

ప్రజాశక్తి-మంత్రాలయం

మంత్రాలయం మండల పరిధిలోని తుంగభద్ర గ్రామ సమీపంలో ఉన్న తుంగభద్ర నదిలో స్నానానికి వెళ్లి వీరేంద్ర గౌడ్ (26)మృతి చెందినట్లు మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులకు సమాచారం అందించారు. తుంగభద్ర నదిలోకి స్నానం చేయడానికి వెళ్ళి ప్రమాదవశాత్తు కాలుజారి నదిలోకి కొట్టుకొని పోయినట్టు చెప్పారు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి ఊపిరాడక చనిపోయినాడని మతుని తల్లి లక్ష్మి ఈశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మతుడు అవివాహితుడని, ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం చేసేవాడని తెలిపారు. తల్లిదండ్రులకు వీరేంద్ర గౌడ్ చిన్న కుమారుడని పేర్కొన్నారు.


వీరేంద్రగౌడ్ (ఫైల్)

పత్తికొండ ఎస్‌టియు నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పత్తికొండ..

పత్తికొండ పట్టణంలోని శాంతి టాలెంట్ స్కూలులో ఎస్‌టియు సీనియర్ నేత నాగేంద్రప్ప ఆధ్వర్యంలో పత్తికొండ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా ఆవులనాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మారుతి, ఆర్థిక కార్యదర్శిగా మండ్ల వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులుగా నాగార్జున, శేషగిరి , కృష్ణమూర్తి, లక్ష్మన్న కార్యదర్శులు తిరుమలేశు,కిరణ్ కుమార్, శేఖర్ జగదీష్, వెంకటేష్ నాయక్, తిప్పన్న ఆర్థిక కమిటీ సభ్యులు నటరాజ్ , మహిళా కన్వీనర్ సరస్వతమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్‌టియు రాష్ట్ర నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



అపోహాలను ప్రజలు నమ్మకండి

ఫారెస్ట్ అధికారులు

ప్రజాశక్తి-ఆస్పరి


ఆస్పరి మండలంలో గత వారం రోజుల నుండి ఆస్పరి, చిన్న హోతూరు గ్రామ పొలాలలో చిరుతపులి సంచరిస్తుందని కొంతమంది ప్రచారం చేయడం వల్ల ప్రజలు, రైతులు బయాందోళనకు గురు అవుతున్నారని వారి మాటలు నమ్మొద్దని ఆదోని ఫారెస్ట్ రేంజ్ అధికారులు తేజస్వి, ఆలూరు సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఆస్పరి సమీపాన ఉన్న పొలాలకు వెళ్లి వాటి జాడలను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. అక్కడ పులిజాడ లేదని తోడేళ్ల జాడలుగా గుర్తించినట్లు తెలిపారు. ఏదేమైనప్పటికీ రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు గుంపులుగా జాగ్రత్తగా వెళ్లాలని, తమ వెంట చిన్న పిల్లలను తీసుకెళ్ల కూడదని సూచించారు. వీరి వెంట బీటు అధికారులు బాలకృష్ణ, మధు మోహన్, కెడిసిసి జిల్లా బ్యాంకు మాజీ డైరెక్టర్ రాఘవేంద్ర, రైతులు ఉన్నారు.

భారతంలో కర్ణుడు అసమానవీరుడు

విషాదాంత నాయకుడుగా మిగిలిన కర్ణుడు

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

మేడూరి దీక్షితుల వెంకట సుబ్బయ్య వర్ధంతి సందర్భంగా స్మారకోపన్యాసం మహాభారతంలో కర్ణుడు అనే అంశంపై పింగళి సూరన్న తెలుగుతోటలో నిర్వమించారు. సభాధ్యక్షులుగా చంద్రశేఖర కల్కూర వ్యవహరించారు. తెలుగు దీక్షల వెంకటసుబ్బయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కల్కూర మహాభారతం గొప్పతనాన్ని వివరిస్తూ కన్నడలో కర్ణునిపై పంపకవి రాసిన పద్యాలు పాడారు. భారతంలో గుర్తించుకోదగ్గ పాత్ర కర్ణుడేనన్నారు. ముఖ్య వక్తగా వచ్చిన దామగట్ల సరోజ కర్ణుడు పాత్ర గురించి వివరించారు. భారతం లోని విశేషాలతో పాటు జంధ్యాల పాపయ్య శాస్త్రి పద్యాలను కూడా చక్కగా చదివారు. మహాభారతంలో ప్రముఖ వ్యక్తిగ ప్రణక్రమశాలిగా దాతగా విధివంచితుడుగా వర్ణిస్తూ ఉపన్యసించారు డాక్టర్ వి.పోతన్న , భారతంలో కర్ణపాత్రతో పాటు రామాయణ భాగవత సారాంశాలను వేమన పద్యాలతో వివరించారు. డాక్టర్ దండెబోయిన పార్వతీ దేవి మాట్లాడుతూ కర్ణుని దాన,వీర,శూర, స్నేహ గొప్ప లక్షణాలను వివరిస్తూ కేవల మాత్సర్యం, స్వాతిశయం పరిస్థితులు కర్ణుని సుగుణాలను హరించి అధర్మం పక్షాన చేర్చాయన్నారు. జెఎస్‌ఆర్‌కె శర్మ కర్ణపర్వాన్ని, కలుగోట్ల విజయాత్రేయ రచించిన 'కర్ణుడు' పుస్తకం లోని పద్యాలను, నండూరి రామకృష్ణమాచార్య పద్యాలను ఉటంకిస్తూ కుంతీదేవి బాధను కర్ణునికి వచ్చిన శాపాలను వివరించారు. ఎంతటి వీరుడో, ఎంత త్యాగి అంటూ కౌంతేయుడు, రాధేయుడు కావటం, సూర్య సుతుడు సూత సుతుడు కావటం. రాజరిక లక్షణాలున్నప్పటికీ విధి వక్రించిన కారణంగా ప్రతి నాయకునిగా మిగిలినాడని ఉపన్యసించారు. వక్తకు సన్మానం తర్వాత జాతీయ గీతంతో సభ ముగిసింది. కార్యక్రమంలో కావెంసుబ్బలక్ష్మి, చంద్రమౌళిని, లక్ష్మయ్య, రవీంద్రనాథ్, సునీత, రంగనాథ్, చంద్రశేఖర శాస్త్రి, గంగిరెడ్డి హసీనా,తదితరులు పాల్గొన్నారు.


మేడూరి దీక్షితుల వెంకట సుబ్బయ్య చిత్రపటానికి నివాళ్లు అర్పస్తున్న అథితులు

విద్య, ఉపాధి కోసం పోరాడుదాం : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆలూరు

అందరికీ విద్య, ఉపాధి కోసం పోరాడుదామని డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎండి. అంజిబాబు పేర్కొన్నారు. డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక జ్యోతిబసు భవనం దగ్గర ఆయన ఆదివారం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి డివైఎఫ్ఐ ప్రాంతీయ కార్యదర్శి మైన అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ యువతీ యువకుల అభ్యున్నతి కోసం, ఐక్యత కోసం కృషి చేస్తూ యువతలో దేశభక్తి భావాలు పెంచుతూ దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేయాలని 1980లో డివైఎఫ్ఐ ఏర్పడిందని గుర్తు చేశారు. ఆనాటి నుంచి యువతరం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూనే ఉందన్నారు. సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం, అత్యాచారాలు వంటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా, శ్రమదానం, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతున్న ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పెద్ద పెద్ద పరిశ్రమలు వస్తున్నట్లు కూటమి ప్రభుత్వం భ్రమలు కల్పిస్తుందన్నారు. కానీ పేదల భూములను పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. డ్రగ్స్ రహితం సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. దేశంలో అసమానతలకు కారణమైన ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు షాకీర్, సీనియర్ నాయకులు నారాయణ స్వామి, హనుమంతు, కృష్ణ, డివైఎఫ్ఐ ప్రాంతీయ అధ్యక్షులు గోవర్ధన్, ఉపాధ్యక్షులు చంద్ర, శ్రీరామ్, డాకీ నాయక్ పాల్గొన్నారు.



నేటికీ ఎస్‌సిలంటే చిన్న చూపేనా : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి - కోసిగి

నేటికీ సమాజంలో దళితులను చిన్న చూపు చూడడం బాధాకరమని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు సామెల్ అన్నారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పాలకులు, అధికారులు కుల వివక్షను చూపుతూ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. దళిత డీలర్ ఆవుల మారెప్పను రెవెన్యూ అధికారి ఆర్ఐ శ్రీరాములు వేధించడం, మూడుసార్లు సస్పెండ్ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అలాగే డి.బెళగల్ గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో దళిత సర్పంచి మాల పద్మను పక్కన పెట్టడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ఆర్ఐ శ్రీరాములుపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఎం.ఎస్. పి జిల్లా ఉపాధ్యక్షులు దుర్గప్ప మాదిగ, మంత్రాలయం తాలూకా కోకన్వీనర్ దేవన్న మాదిగ, జయన్న మాదిగ, మండల ఉపాధ్యక్షుడు ఎస్. ప్రకాష్ మాదిగ, అధికార ప్రతినిధి నరసింహులు, అంజి, నరసింహులు, ఎంపిటిసి రాజు, దావీదు, బుజ్జి, మారేషు, రాజేష్, నరసప్ప, కరయ్య, కిరణ్ పాల్గొన్నారు.



భక్త జన సంద్రం మంత్రాలయం

-శ్రీ మఠం మేనేజర్, సిఐ ఆధ్వర్యంలో భద్రత

ప్రజాశక్తి మంత్రాలయం : ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో మంత్రాలయం భక్త జనసంద్రంగా మారింది. శని ఆదివారాలు సెలవు రోజులు కావడంతో స్వామి వారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శనివారం శ్రీకాకుళం జిల్లాలోని కాశీ బుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందిన నేపథ్యంలో సిఐరామాంజులు, ఎస్ఐ శివాంజల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఆంధ్ర కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉండడంతో దేశ నలుమూలల నుంచి బస్సుల ద్వారా ఎక్కువ సంఖ్యలో తరలి రావడంతో పాటు ప్రైవేటు వాహనాల్లో కూడా భక్తులు తరలి వచ్చారు. స్వామి దర్శనార్థం ఆలయం చేరుకున్న భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొనేందుకు బారులు తీరారు. శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ముందస్తు ప్రణాళికతో తుంగభద్ర నది తీరం నుంచి వచ్చిన భక్తులకు కొత్తగా ఏర్పాటు చేసిన క్యూలైన్ ద్వారా దర్శన అవకాశం కల్పించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని శ్రీ మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు సిఐ రామాంజులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు భద్రత కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహిస్తూ సూచనలతో స్వామి వారిదర్శనం త్వరగా ముగించుకొని బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు.




ఆంధ్రజ్యోతి విలేకరిని పరామర్శిస్తున్న వైసిపి నాయకులు

ఆంధ్రజ్యోతి విలేకరికి పరామర్శ

ప్రజాశక్తి-నందవరం

నందవరం మండలం ఆంధ్రజ్యోతి విలేకరి కాశీంను వైసిపి నాయకులు ఆదివారం పరామర్శించారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనను వైసిపి మండల కన్వీనర్ జె.శివారెడ్డి, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షిరెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు కెఆర్.రామకోటేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మిగనూరు పట్టణ మునిసిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి.నజీర్ అహమ్మద్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య స్థితిగురించి అడిగి తెలుసుకున్నారు. నేతలు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేసే పాత్రికేయులు సమాజానికి మార్గదర్శకులని, అలాంటి జర్నలిస్టులను పరామర్శించడం ప్రతి ఒక్కరి బాధ్యతని వారు అభిప్రాయపడ్డారు.



సాఫ్ట్ బాల్ జిల్లా అధ్యక్షుడిగా కుబేర నాయుడు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

కర్నూలు ఏ క్యాంపు లోని మాంటిస్సోరి విద్యా సంస్థ ఆవరణలో నిర్వహించిన ఉమ్మడి కర్నూలు జిల్లా నూతన కార్యవర్గ సమావేశంలో అబ్జర్వర్ వెంకటేష్ , సిఇఒ ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్, రిటర్నింగ్ ఆఫీసర్ అడ్వకేట్ వంశీ కృష్ణా పర్యవేక్షణలో జిల్లా అధ్యక్షుడిగా కుబేర నాయుడు, ఉపాధ్యక్షుడిగా రంగముని, కార్యదర్శిగా విజయ్ కుమార్, కోశాధికారిగా ఉమామహేశ్వరి, సంయుక్త కార్యదర్శిగా అయ్యన్న గౌడ్ , కార్యవర్గ సభ్యులుగా మాధవి, శాంతరాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎంపికైన నూతన కార్యవర్గం నాలుగు సంవత్సరాల పాటు సాఫ్ట్ బాల్ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, దీనికి సహకారం అందించిన సీనియర్ క్రీడాకారులకు వారు నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



యువత వ్యాపార రంగంలో రాణించాలి : వైసిపి

ప్రజాశక్తి - కౌతాళం

యువత వ్యాపార రంగంలో రాణించాలని మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాదచారి పిలుపునిచ్చారు. కౌతాళంలో బల్లెకల్లు సర్పంచి లోకేష్ నూతనంగా ఏర్పాటు చేసిన ఛాయ్ ట్రిప్ టీ స్టాల్ ప్రారంభోత్సవానికి ఆయన ఆదివారం హాజరై ప్రారంభించారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసమే కాకుండా వ్యాపార రంగాల్లో రాణించి నలుగురికి ఉపాధి కల్పించేలా ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కౌతాళం సర్పంచి పాల్ దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, వడ్డే రాము సత్యప్పాస్వామి, వడ్డే చిన్న ఉసేని, మండల నాయకులు సమ్మద్, ఎంపిటిసి మూకన్న, నారాయణ, అగసుల దిన్నె శ్రీకాంత్ గౌడ్, ఖలీల్, బాషా, జనసేన పార్టీ మండల అధ్యక్షులు రామాంజనేయులు, బిజెపి మైనారిటీ నాయకులు నబీసాబ్, రామచంద్ర పాల్గొన్నారు.

శ్రీ మఠంలో రాఘవేంద్రుని నిజ బృందావన దర్శన భాగ్యం

ప్రజాశక్తి- మంత్రాలయం

మంత్రాలయంలో భక్తులకు రాఘవేంద్రస్వామి నిజ బృాదావన దర్శన భాగ్యం కల్పించారు. ఆదివారం ఏకాదశి తిథి సందర్భంగా రాఘవేంద్రుని బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసి అర్చనతో కాషాయ వస్త్రాలతో తులసి మాలతో అందంగా అలంకరించారు. పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి ఆరాధ్య దైవమైన మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు ఇచ్చారు.



ఎస్ఐను కలిసిన గురురాజ్ దేశయ్

ప్రజాశక్తి - నందవరం

నందవరం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన తిమ్మారెడ్డిని దేశయ్ నెట్వర్క్ అధినేత గురురాజ్ దేశయ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయం కోసం పోలిస్ స్టేషనుకు వచ్చిన బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సామాన్య ప్రజలకు చట్టపరంగా ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మాజీ సర్పంచి ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్నగౌడ్, కళ్ళెల్ శివ, డానియల్, గని, మిన్నల, ఆది ఆంధ్ర స్కూల్ చైర్మన్ పి శివ, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ పాల్గొన్నారు.

ప్రతి వీధిలో పారిశుధ్య సిబ్బంది వివరాలు

-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

-ప్రజలకు అందుబాటులో సులభమైన సమాచార వేదిక

-మెరుగైన పారిశుధ్యానికి వినూత్న కార్యాచరణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరాన్ని రాష్ట్రంలోని స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో నగరపాలక సంస్థ ప్రత్యేక అడుగులు వేస్తోంది. అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన కమిషనర్ పి.విశ్వనాథ్, తాజాగా మరో వినూత్న ఆలోచనను ఆచరణ లోకి తెచ్చారు. ప్రతి వీధిలో పారిశుధ్య సేవలు మరింత సమర్థవంతంగా జరిగేలా స్థానికులకు పారిశుధ్య సిబ్బంది వివరాలు, ఫోన్ నంబర్లు, చెత్త సేకరణ సమయాలు వంటి సమాచారం అందుబాటులో ఉంచుతూ ప్రత్యేక వాల్ పెయింటింగ్ కార్యక్రమం ప్రారంభించారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందనను పొందుతోంది. నగరంలోని అన్ని వీధుల్లో వాల్ పెయింటింగ్‌ల రూపంలో ఈ సమాచారం ఉంచడం ద్వారా ప్రజలకు తక్షణ సౌకర్యం లభిస్తోంది. ఈ వాల్ బోర్డుల ద్వారా ప్రజలు తమ ప్రాంతానికి బాధ్యత వహించే పిహెచ్ వర్కర్లను నేరుగా సంప్రదించి పారిశుధ్య సేవల గురించి తెలుసుకోవచ్చు. ఒకవేళ వారి స్పందించకపోతే శానిటేషన్ కార్యదర్శి, శానిటేషన్ ఇంస్పెక్టర్‌లను ఫోన్ చేసే వెసులుబాటు సైతం కల్పించారు. ఎక్కడైనా చెత్త పేరుకుపోవడం లేదా పారిశుధ్య లోపం గమనించినప్పుడు, ఈ ఫోన్ నంబర్ల ద్వారా సమాచారమివ్వడం ద్వారా సమస్యలు తక్షణ పరిష్కారమవుతాయి. ప్రతిరోజు చెత్తసేకరణ, వారానికి ఒకసారి పూడికతీత పనులు అనే వివరాలు కూడా స్పష్టంగా ఇచ్చారు. దీనిపై కమిషనర్ పి.విశ్వనాథ్ మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతోనే శుభ్రమైన నగరం సాధ్యమని, ప్రతి వీధిలో ఈ వివరాలు అందుబాటులో ఉండటం వల్ల పారదర్శకత పెరుగుతుందన్నారు. ప్రజలు సహకరించి తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, చెత్త ఎక్కడబడితే అక్కడ పోయకుండా నగరపాలక వాహనాలకే అప్పగించాలని కోరారు. స్వచ్ఛతలో పైచేయి సాధించేందుకు ప్రతి పౌరుడు కలిసిరావాలని, స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. 'శుభ్రంగా, అందంగా, ఆరోగ్యకరంగా' అనే లక్ష్యంతో ముందుకు సాగుతూ, ప్రజలతో నేరుగా అనుసంధానమయ్యే ఈ వినూత్న పారిశుధ్య సమాచార సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ప్రజలను కోరారు.

టిడిపి ఇన్‌ఛార్జిని కలిసిన కోసిగి ఎస్ఐ

ప్రజాశక్తి-మంత్రాలయం



కోసిగి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రమేష్‌రెడ్డి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిరాఘవేంద్రరెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిశారు. ఆదివారం మాధవరం గ్రామంలోని ఇంచార్జ్ స్వగృహంలో ఆయన్ను కలుసుకొని పూలబొకే అందజేశారు. ఆయన మాట్లాడుతూ విధులను సక్రమంగా బాధ్యతగా చేయాలని, ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారితో మర్యాదతో ప్రవర్తించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆటో యూనియన్ మద్దతు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : విజయవాడ కు ఇంటర్ సిటీ రైలు నడపాలని. కొత్త రైలు మార్గాలు నిర్మిం చాలని రైల్వే వర్క్ షాఫ్ వెంటనే పూర్తి చేయాలనీ కోరుతూ సిపిఎం అధ్యరంలో ఈనెల 1, 2 తేదీలలో రైల్వే స్టేషన్ ముందు చేపట్టిన నిర సన దీక్షలకు ఆటో యూనియన్ మద్దతు తెలి పింది. సిసిఎం పోరాటంలో ఆటో కార్మికులను భాగస్వాములను చేస్తామన్నారు. ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ మాట్లాడారు. ఆటో యూనియన్ న్యూ సిటీ అధ్యక్ష కార్యదర్శులు హుసేన్ వలి, బి. రాధాకృష్ణ నాయకులు మల్లి, మురళి, శీను, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

బిసి విద్యార్థి సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరం లోని బిర్లా కాంపౌండ్ లోని జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యాలయం లో బిసి విద్యార్థి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థి రంగా సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు సాగాలని పేర్కొన్నారు. రాష్ట్రప్రధాన కార్యదర్శిగా కటారుకొండ సాయి కుమార్, రాష్ట్ర కార్యదర్శిగా కడుమూరు గిరీష్ – స్టేట్ సెక్రటరీ రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్, కురువ సురేంద్ర జిల్లా అధ్యక్షులుగా పోతులపాడు నాగరాజు – జిల్లా ఉపాధ్యక్షులుగా కురువ రంగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శిగా. పింజరి ఖాజా హుస్సేన్ తో పాటు నియోజకవర్గాలకు అధ్యక్షులను ఎన్నుకున్నారు.

శ్రీశైలానికి 1100 మంది భక్తులు పాదయాత్ర

ప్రజాశక్తి - ఆస్పరి

మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో వెలిసిన శ్రీ పంచలింగేశ్వర స్వామి ఆలయం నుండి శ్రీశైలానికి 1100 మంది భక్తులు పాదయాత్రగా బయలుదేరారు. ఆదివారం ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్వాహకులు శ్రీనివాస నాయన ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు.

ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీక మాసంలో పాదయాత్ర చేయడం ప్రత్యేకమన్నారు. సోమవారం శ్రీశైలం చేరుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో భక్తులు దత్తాత్రేయ రెడ్డి, ప్రసాద్, కృష్ణారెడ్డి, రవిచంద్ర, వీరేష్, సుధా, నాగరాజు, సూరి, మూకన్న, సంతోష్ స్వామి, బాలాజీ స్వామి, అనిల్ స్వామి, నీలకంఠ, భాస్కర్ రెడ్డి, రవీంద్ర, బాబు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరులోని 2000–01 బ్యాచ్‌కు సంబంధించిన పదో తరగతి పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితుని కుటుంబానికి చేయూత నందించారు. వివరాలు.. మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన తమ స్నేహితుడు వన్నూరు స్వామి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని రూ. 24వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తోటి స్నేహితుడు అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడని తెలిసి అందరం చేతులు కలిపి తోచినకాడికి ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. స్వామి



కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు.

ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎపిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హృదయ రాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ ప్రతినిధి బృందం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ను కలిసి వినతి పత్రం సమర్పించారు . రాష్ట్ర అధ్యక్షులు జి. హృదయరాజు జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్ ఉన్నారు. రాష్ట్ర అధ్యక్షులు హృదయరాజు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఒక సబ్జెక్టు బోధిస్తున్న ఉపాధ్యాయులకి వారికి సంబంధంలేని సబ్జెక్టులో 80 శాతం ప్రశ్నలు ఇచ్చి అర్హత సాధించ మనడం ఆశాస్త్రీయమని పేర్కొన్నారు. ఎంపీని కలిసిన వారిలో రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు టీవీ రామకృష్ణయ్య , జిల్లా అదనపు కార్యదర్శి పివి. శేషయ్య, జిల్లా కార్యదర్శి తులసీశ్వర్ రెడ్డి, ఎపిటిఎఫ్ నాయకులు హేమంత్ బాబు ,శ్రీనాథ్, శ్రావణ్ కుమార్, శ్రీనివాసరెడ్డి నవీన్, దాదా పీర్ ,తదితరులు పాల్గొన్నారు

రంగస్థలం కళాకారులకు విశిష్ట సేవ పురస్కారాలు

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

కర్నూలు ఉత్సవ్ 2025 లో భాగంగా రంగస్థల కళాకారులకు టిజివి కళాక్షేత్రం రంగస్థల కళాకారుల విశిష్ట సేవా పురస్కారాలతో సత్కరించింది. ఆదివారం రాత్రి జరిగిన పురస్కార ప్రధాన ఉత్సవానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హాజరయ్యారు. పురస్కార గ్రహీతలను అభినందించారు. పురస్కారం పొందిన వారిలో పత్తికొండకు చెందిన రంగారెడ్డి, హుస్సేనాపురం కు చెందిన మల్లారెడ్డి, కర్నూలు చెందిన రాధిక, చంద్రన్న, మేకప్‌మెన్ సి.శ్రీనివాసులు, ఆళ్లగడ్డకు చెందిన సిద్దయ్య, తుడిచెర్లకు చెందిన సాయిబాబా, నంద్యాలకు చెందిన రంగస్థల నటి శారదాబాయి, మేకప్ మెన్ రామబ్రహ్మం తదితరులు ఉన్నారు. టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య ప్రధాన కార్యదర్శి యాగంటి ఈశ్వరప్ప, సహాయ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

నేడు నగరపాలక ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం సోమవారం ఉదయం 10:30 గంటలకు నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేషన్ అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రెయినేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా https:Meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

నేడు డయల్ యువర్ ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

ఎపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థలో తొలిసారిగా డయల్ యువర్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేయడం ద్వారా తమ విద్యుత్ సమస్యలను నేరుగా సిఎండి దృష్టికి తీసుకురావచ్చాన్నారు. వాటిని పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10:00 నుంచి 12:00 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనికోరారు. వినియోగదారులు మొబైల్ నంబరు: 9133331912కు చాట్ చేయడం ద్వారా కూడా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు.

వేగంగా మారెమ్మ, సుంకులమ్మ రాతి గుడి పనులు

ప్రజాశక్తి-సి బెళగల్

సంఘాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మారెమ్మ, సుంకులమ్మ గుడి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఆదివారం గ్రామ పెద్దలు రాతి దిమ్మెలను గోడలను క్రెన్ ద్వారా నిర్మాణం పనులు చేపట్టి త్వరలో ప్రతిష్టాపన నిర్వహిస్తామని మీడియాలో పేర్కొన్నారు. ఇప్పటికి ఆలయానికి రూ.25 లక్షలు ఖర్చు అయ్యిందని , పూర్తి కావడానికి మరో రూ.15 లక్షలు కావాల్సి ఉందని గ్రామపెద్దలు తెలిపారు.